Facebook.varadhinews

విశ్వ వారధి

తెలుగు దిన పత్రిక

www.varadhinews.com

సంపుటి:1
సంచిక:104
మంగళవారం,
04.03.2025

WANTED

జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.

తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ /మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

సంప్రదించాల్సిన నెంబర్లు:
9492580091



# రేపటి నుంచి ఇంటర్ పరీక్షలు

### 5 నిమిషాలు ఆలస్యమైనా ఓకే..

- లొకేషన్‌గుర్తించేలా హాల్‌టికెట్‌పై క్యూఆర్ కోడ్
- ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య
- హాజరుకానున్న 9.96 లక్షల మంది విద్యార్థులు

వారధి, స్టేట్ బ్యూరో:

తెలంగాణలో మార్చి 5 నుంచి మార్చి 25 వరకు జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు ఇంటర్మీడియట్ విద్యా మండలి విస్తృతమైన ఏర్పాట్లు చేసింది. ఇంటర్ పరీక్షలను ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,532 కేంద్రాలలో మొత్తం 9,96,971 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని వెల్లడించారు. ఇంటర్ పరీక్షలను స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా నిర్వహించడానికి చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, సిట్టింగ్ స్క్వాడ్‌లతో సహా 1,532 మంది పరీక్షా సిబ్బందిని నియమించినట్లు వెల్లడించారు. అన్ని పరీక్షా కేంద్రాలకు రవాణా సదుపాయాలు, తాగునీరు, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు ఉదయం 8:45 గంటలకు పరీక్ష

..మిగతా 2 లో

# కృష్ణా, గోదావరిలో నీళ్ల లెక్కలు తేల్చండి..

### కృష్ణా జలాల్లో తెలంగాణకు 70 శాతం వాటా ఇవ్వాల్సిందే



- గోదావరి నికర జలాల వాటానూ తేల్చండి
- పాలమూరు-రంగారెడ్డి, సీతారామ, సమ్మక్క సాగర్‌లకు అనుమతులివ్వండి
- గోదావరిపై రాష్ట్ర ప్రాజెక్టులకు శాశ్వత కేటాయింపులు జరపాలి
- పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోండి
- కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటికల్ సీఎం రేవంత్ వినతి
- సాగునీటి పథకాలకు వడ్డీలేని రుణాలివ్వాలని అభ్యర్థన

*కృష్ణా, గోదావరి జలాల్లో రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకునే విషయంలో ఏమాత్రం వెనక్కుతగ్గేది లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం నాడు సీఎం రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితో కలిసి ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణకు దక్కాల్సిన నీటి వాటాల గురించి ఆయనకు వివరించారు. గోదావరి, కృష్ణా నదీ జలాల విషయంలో తెలంగాణ హక్కులను కాపాడాలని కోరారు. రాష్ట్ర సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కేంద్ర మంత్రికి అందించారు.*

వారధి, స్టేట్ బ్యూరో:

కృష్ణా నదీ పరీవాహకం 70% తెలంగాణలో ఉంటే 30% మాత్రమే ఆంధ్రప్రదేశ్‌లో ఉందని.. అందువల్ల కృష్ణా జలాల్లో 70% వాటా తెలంగాణకు కేటాయించాలన్నారు. గోదావరికి సంబంధించి తెలంగాణ వాటా నికర జలాలను తేల్చిన తర్వాతే ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదించిన పోలవరంబనకచర్ల ప్రాజెక్టుపై నిర్ణయం తీసుకోవాలని కోరారు.

**ఏపీ నీటి దోపిడీని అడ్డుకోవాలి..**

కృష్ణా పరీవాహక ప్రాంతం తెలంగాణలో ఎక్కువగా ఉన్నప్పటికీ కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) పక్షపాతంగా ఆంధ్రప్రదేశ్‌కు 66%, తెలంగాణకు 34% నీటి కేటాయింపులు చేసింది. ఫలితంగా మేం ఏళ్లుగా నష్టపోతూ వస్తున్నాం. ఈ ఏడాది సైతం ఆంధ్రప్రదేశ్... తన కేటాయింపులకు మించిన నీటిని తరలించుకుపోయింది. ఇకపై నీటి తరలింపు జరగకుండా చూడటంతోపాటు కృష్ణా ప్రాజెక్టుల నుంచి నీటి విడుదలకు సంబంధించి వెంటనే టెలిమెట్రీ యంత్రాలు ఏర్పాటు చేయండి. అవసరమైతే అందుకయ్యే మొత్తాన్ని మేమే భరిస్తాం. పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి 2022లోనే డీపీఆర్ సమర్పించినా

..మిగతా 2 లో



## మల్క కొమురయ్యది చారిత్రాత్మక విజయం

- మోడీకి అంకితం చేస్తున్నాం
- ప్రధాని మీదున్న నమ్మకంతోనే దేశవ్యాప్తంగా బీజేపీ గెలుపు
- టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం
- కొమురయ్యకు కేంద్ర మంత్రి బండి సంజయ్ అభినందనలు

2 లో

# మార్చి 8 తర్వాత మహిళా ఉద్యమం

### కాంగ్రెస్ సర్కారుకు గుణపాఠం చెబుతాం

- 8వ తేదీ లోపు మహిళల పథకాలపై స్పష్టతనివ్వాలి
- లేదంటే పోస్టు కార్డు ఉద్యమం ప్రారంభిస్తాం
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వార్నింగ్

వారధి, స్టేట్ బ్యూరో:

తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీలను నెరవేర్చకుంటే కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని

..మిగతా 2 లో





# కొడుకు కాదు.. కాల యముడు

- ఆస్తి కోసం తల్లిని కత్తితో పొడిచి హత్య
- మద్యానికి బానిసై తరచూ తల్లితో గొడవ
- నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు
- సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్‌లో ఘటన

వారధి, స్టేట్ బ్యూరో:

నవమాసాలు మోసి అల్లారు ముద్దుగా పెంచుకున్న కన్న కొడుకే ఆ తల్లికి శాపంగా మారాడు. ఏ తల్లి అయినా ఇలాంటి కొడుకునా కని పెంచింది అనుకునేలా విచక్షణ మరిచి తల్లిని పొట్టనపెట్టుకున్నాడు. మద్యానికి బానిసై తరచూ గొడవ పడుతూ కుటుంబానికి భారం అయినా.. అన్నీ భరిస్తూ పోషిస్తూ వస్తున్న తల్లిని కిరాతకంగా పొడిచి చంపడం

..మిగతా 2 లో



## వనపర్తికి మరో రూ.1000 కోట్లు

- అభివృద్ధిపై చర్చకు సిద్ధమా..?
- అసత్య ఆరోపణలు మానుకోవాలి
- వనపర్తి చరిత్రలో మాజీ ఎమ్మెల్యేల పేర్లను చిరస్థాయిగా నిలిపాం
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

2 లో

# టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ హవా

- కరీంనగర్‌లో మల్క కొమురయ్య జయకేతనం
- నల్లగొండలో సత్తా చాటిన పీఆర్టీయూ
- రెండో ప్రాధాన్యత ఓట్లతో శ్రీపాల్ రెడ్డి విజయం
- పట్టభద్రుల స్థానంలో కొనసాగుతున్న ఉత్కంఠ
- 40వేలకు పైగా చెల్లని ఓట్లు
- నేటి సాయంత్రానికి ట్రెండ్స్ వెల్లడయ్యే చాన్స్

వారధి, స్టేట్ బ్యూరో:

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కమలం విరబూసింది. రాష్ట్రంలో మొత్తం 2 ఉపాధ్యాయ, 1 గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగ్గా సోమవారం ఉదయం నుంచి కౌంటింగ్ మొదలైంది. టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి ఫలితాలు వెల్లడయ్యాయి. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి భారీగా ఓట్లు (2,50,000) పోలవడంతో సోమవారం మొత్తం ఓట్ల విభజనకే సరిపోయింది. దాదాపు 40వేలకు పైగా చెల్లని ఓట్లు నమోదయ్యాయి.

కరీంనగర్‌లో మల్క కొమురయ్య విజయం



కరీంనగర్ మెదక్ ఆదిలాబాద్ నిజామాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి మల్కా కొమురయ్య

..మిగతా 6 లో

# మాకు ఎమ్మెల్సీ సీటివ్వండి..

- పొత్తు ధర్మం పాటించాలి
- పీసీసీ చీఫ్ కు సీపీఐ రిక్వెస్ట్
- పొత్తులో భాగంగా సీటు కోసం టీజేఎస్ యత్నం

2 లో






## అనోరాకు ఆస్కార్..

- ఉత్తమ చిత్రం, ఉత్తమ నటి సహా 5 అవార్డులు

రికార్డు సృష్టించిన దర్శకుడు సీన్ బేకర్

అమెజాన్ ప్రైమ్ వీడియోలో అందుబాటులోకి

2 లో

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com


# కృష్ణా, గోదావరిలో నీళ్ల లెక్కలు తేల్చండి..

మొదటిపేజీ తరువాయి

అనుమతులివ్వలేదు. అదే సమయంలో న్యాయస్థానాల పరిధిలో ఉన్న అప్పర్‌భద్రకు మాత్రం అనుమతులిచ్చారని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

**పోలవరం–బనకచర్లను అడ్డుకుంటాం..**

కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. డిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్ తో సీఎం రేవంత్ రెడ్డి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన సీఎం రేవంత్. నీటి కేటాయింపులు..ప్రాజెక్టులకు నిధులపై ప్రధానంగా చర్చించామని చెప్పారు. కృష్ణాజలాల్ని ఏపీ అక్రమంగా వాడుకుంటోందన్నారు. దీనిపై జోక్యం చేసుకోవాలని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ ను కోరినట్లు చెప్పారు. ఏపీ కృష్ణా నీటిని అక్రమంగా తరలించుకపోతుందన్నారు. కృష్ణా డెల్టా స్థిరీకరణ చేసుకుని ఎక్కువ నీటిని వాడుకుంటోందన్నారు. గోదావరి ప్రాజెక్టుపై ఏపీ నిర్మిస్తోన్న బనకచర్లపై అభ్యంతరం చెప్పామన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్ తో గోదావరిలో కూడా ఇదే తరహా సమస్య వస్తుందన్నారు రేవంత్ రెడ్డి. నికర జలాల కేటాయింపు తర్వాతే ఏదైనా ప్రాజెక్టకు అనుమతివ్వాలన్నారు రేవంత్.

మేం నికర జలాలపై సమ్మక సారక్క ప్రాజెక్టు, సీతారామ తదితర ప్రాజెక్టులు కడుతున్నాం. మా శాశ్వత కేటాయింపుల్లోని ప్రాజెక్టులపై ఏపీ ఎందుకు అభ్యంతరం చెబుతోంది?. గోదావరి వరద జలాలపై కట్టే ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలంటే ముందుగా నికర జలాల ప్రాజెక్టుల లెక్క తేల్చాల్సిందే. సముద్రంలో వృధాగా కలిసే వరద జలాలను కృష్ణా బేసిన్‌కు తరలిస్తామని ఆంధ్రప్రదేశ్ చెబుతోంది. అలాంటప్పుడు నికర జలాలపై ఉన్న మా ప్రాజెక్టులకు ఎందుకు అభ్యతరం చెబుతోంది. వరద జలాలపై కట్టిన ఆయకట్టును స్థిరీకరిస్తే ఆ మేరకు నీటి కేటాయింపులు జరుపుతామంటున్నారు. కృష్ణా జలాలపై కూడా అదే పరిస్థితి ఏర్పడింది.

ఆయకట్టు లెక్కల ప్రకారమే తెలంగాణకు తాత్కాలిక వాటా తగ్గింది. కృష్ణా డెల్టాలో ఆయకట్టు స్థిరీకరించడం వల్ల 811 టీఎంసీల ఉమ్మడి వాటాలో 512 టీఎంసీలు ఆంధ్రప్రదేశ్ వినియోగించుకుంటోంది. తెలంగాణ కేవలం 299 టీఎంసీలు మాత్రమే వినియోగించుకుంటోంది. ఇందుకు ప్రధాన కారణం తెలంగాణ ప్రాజెక్టులు పూర్తి కాకపోవడం, ఏపీలో పూర్తయిన ప్రాజెక్టులకు నీటిని కేటాయించడం వల్లనే. కృష్ణా నదిలో తలెత్తిన పరిస్థితి గోదావరి విషయంలో జరగకూడదు. నికర జలాలపై మా ప్రాజెక్టులు పూర్తయిన తర్వాతనే వరద జలాలపై నిర్మించే ప్రాజెక్టుల సంగతి చూడండి అని రేవంత్ అన్నారు.

కృష్ణా నది జలాలను ఏపీ అక్రమంగా తీసుకెళ్తన్నవిషయాన్ని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ కు ఫిర్యాదు చేశామన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. పాలమూరు రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టులకు నిధులు ఇవ్వాలని కోరామన్నారు. ప్రాజెక్టులకు నిధులు ఇవ్వాలని కోరాం.. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ సానుకూలంగా స్పందించారని చెప్పారు.

# వనపర్తికి మరో రూ.1000 కోట్లు

- అభివృద్ధిపై చర్చకు సిద్ధమా..?
- అసత్య ఆరోపణలు మానుకోవాలి
- వనపర్తి చరిత్రలో మాజీ ఎమ్మెల్యేల పేర్లను చిరస్థాయిగా నిలిపాం
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వారధి న్యూస్, వనపర్తి బ్యూరో:



వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక 14 నెలల్లో రూ.1000 కోట్ల అభివృద్ధి పనులను చేపట్టామని.. త్వరలోనే మరో రూ.1000 కోట్ల అభివృద్ధి పనులకు అనుమతులు తీసుకురానున్నట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి ఎమ్మెల్యే మేఘారెడ్డి సవాల్ విసిరారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో గత తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 14 నెలల్లో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అని మాజీమంత్రి నిరంజన్ రెడ్డి కి సవాల్ విసిరారు. వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి పై అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించొవద్దని హితవు పలికారు. ఆదివారం నాడు సీఎం రేవంత్ రెడ్డి వనపర్తి జిల్లా పర్యటనలో భాగంగా ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా స్కూల్‌కు మాజీ ఎమ్మెల్యే జయరాములు పేరు, వనపర్తి జిల్లా కేంద్రంలోని 500 పడకల ఆసుపత్రికి మాజీ ఎమ్మెల్యే బాలకృష్ణయ్య పేరును పెట్టేందుకు ప్రభుత్వాన్ని ఆదేశించారని, అందుకు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే బహిరంగ సభను విజయవంతం చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

వనపర్తికి మంజూరైన బైపాస్ రోడ్డు పనుల కొనసాగింపు, జే ఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల, ఎస్సీ, ఎస్టీ బీసీ గురుకులాలకు సొంత భవనాల నిర్మాణం తదితర అభివృద్ధి పనులకు గాను మరో రూ.1000 కోట్ల నివేదికలను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించామని ఆయన పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 50.5% మెజారిటీ తో ఎంపీపీగా ఉన్న తనను ఎమ్మెల్యేగా ప్రమోట్ చేశారని, అందుకు నియోజకవర్గ ప్రజలకు పెద్ద పాలేరుగా పనిచేయటానికి సిద్ధమై రాజకీయాల్లోకి వచ్చానని స్పష్టం చేశారు. మాజీ మంత్రి హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మెడికల్ కళాశాల మంజూరైన జీవో కాపీని చూపిస్తూ తమ ప్రభుత్వంలో మంజూరైన పనులను తాము చేసామని చెప్పేందుకు ప్రయత్నించడం విడ్డూరంగా ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి 500 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారని చెప్పారు. గత ప్రభుత్వంలో మంజూరైన పనులకు తాము శంకుస్థాపన చేయలేదన్నారు. అభివృద్ధి ముసుగులో అవినీతికి పాల్పడ్డ చరిత్ర మీదని విమర్శించారు. తాను ఎమ్మెల్యే అయిన మొదటి రోజు నుంచి ఈనాటి వరకు ఎటువంటి అవినీతికి పాల్పడ్డానో చెప్పాలని అన్నారు. 60 ఏండ్ల రాజకీయ, పరిపాలనా అనుభవం గల కాంగ్రెస్ పార్టీకి అభివృద్ధి ఎలా చేయాలన్న అనుభవం ఉందన్నారు. ఎమ్మెల్యే వెంట వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కృష్ణ బాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కృష్ణ, మాజీ ఎంపీపీ పిచ్చారెడ్డి, పెబ్బేరు కాంగ్రెస్ నాయకులు అక్కి శ్రీనివాస్ గౌడ్, వనపర్తి యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదిత్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేపటి నుంచి ఇంటర్ పరీక్షలు

మొదటిపేజీ తరువాయి

కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఆలస్యంగా వచ్చే వారికి 5 నిమిషాల గ్రేస్ పీరియడ్ ఇవ్వనున్నామన్నారు. విద్యార్థుల సందేహాలు పరిష్కరించడానికి నాంపల్లి ఇంటర్ బోర్డు కార్యాలయంలో ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. కంట్రోల్ రూమ్ ఉదయం 8:00 గంటల నుంచి రాత్రి 8:00 గంటల వరకు పనిచేస్తుందన్నారు. విద్యార్థులు తక్షణసహాయం కోసం 040 24600110, 9240205555 నెంబర్లను సంప్రదించవచ్చని కార్యదర్శి సూచించారు.

**సీసీ కెమెరాల పర్యవేక్షణలో..**

అన్ని పరీక్షా కేంద్రాలలో సీసీటీవీ కెమెరాలను అమర్చుతాం. వీటిని ఇంటర్ బోర్డు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో 33 స్క్రీన్‌ల ద్వారా పర్యవేక్షిస్తారు. మొబైల్ ఫోన్‌లు, స్మార్ట్ గడియారాలు, సాధారణ గడియారాలు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్ లను పరీక్షా హాళ్ల లోపలకు అనుమతించరు. విద్యార్థులు ఈ వస్తువులను పరీక్ష కేంద్రాలలో నిర్దేశించిన గదులలో జమ చేయాలి. పరీక్ష సమయంలో విద్యార్థులకు సమయం తెలియజేయడానికి ప్రతి అరగంటకు గంట మోగిస్తారు. పరీక్ష రాసేందుకు సహాయం అవసరమైన దివ్యాంగ విద్యార్థులకు చీఫ్ సూపరింటెండెంట్ల పర్యవేక్షణలో స్క్రైబ్‌లను అందిస్తారు. విద్యార్థులు పరీక్షలకు బాగా సిద్ధం కావాలని, ఆత్మవిశ్వాసంతో ఉండాలని, ఒత్తిడికి లోనకావొద్దని కార్యదర్శి కోరారు. 90 రోజుల నిర్మాణాత్మక సన్నాహక ప్రణాళిక పరీక్ష ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. ఆన్సర్ షీట్ల మూల్యాంకనం కోసం, వరంగల్, మెదక్‌లతో సహా 19 మూల్యాంకన కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.

# మార్చి 8 తర్వాత మహిళా ఉద్యమం

మొదటిపేజీ తరువాయి



పురస్కరించుకుని మార్చి 8లోగా మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం సహా హామీలపై కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు.

మహిళలకు ఇచ్చిన హామీల అమలుకు ఒత్తిడి తెచ్చేందుకు ఎమ్మెల్సీ కవిత 'పోస్టు కార్డు ఉద్యమాన్ని' ప్రారంభించారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో 10,000 పోస్టు కార్డులను సీఎం రేవంత్ రెడ్డికి పంపించారు. హామీలను అమలు చేయకుంటే లక్షలాది పోస్టు కార్డులను సోనియా గాంధీకి పంపుతామని కవిత స్పష్టం చేశారు.

"ఏ సోనియా గాంధీ పేరు చెప్పి మహిళల ఓట్లు అడిగారో, అదే సోనియాకు లక్షల పోస్టు కార్డులు పంపి మహిళల ఆగ్రహాన్ని తెలియజేస్తాం" అని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను మభ్యపెట్టి మోసం చేస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. మహిళా సంక్షేమం పేరుతో తప్పుడు హామీలతో మోసం చేస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. సీఎం రేవంత్ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న హామీకి, కేవలం ఒక పెట్రోల్ పంపు ప్రారంభించడమే సమాధానమా? అని ప్రశ్నించారు.

# మాకు ఎమ్మెల్సీ సీటివ్వండి..

- పొత్తు ధర్మం పాటించాలి
- పీసీసీ చీఫ్ కు సీపీఐ రిక్వెస్ట్
- పొత్తులో భాగంగా సీటు కోసం టీజేఎస్ యత్నం

వారధి, స్టేట్ బ్యూరో:

రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ సీట్ల కోసం కాంగ్రెస్‌కు మిత్రపక్షాల నుంచి ఒత్తిడి పెరిగింది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్, సీపీఐ, టీజేఎస్ మధ్య పొత్తు కుదిరింది. ఈ మేరకు తాజాగా సీపీఐ బృందం సోమవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను కలిసింది. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ సీనియర్ నేతలు చాడ వెంకట్ రెడ్డి, తక్కళ్ల పల్లి రాజేశ్వరరావు, పల్లె నర్సింహా బృందం పీసీసీ చీఫ్‌ను కలిశారు. తమ పార్టీ నుంచి ఒకరికి ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లోనే సీపీఐ ఒక సీటు కోసం తీవ్రంగా ప్రయత్నించి భంగపడింది. ఈ ఎన్నికల్లోనే సీపీఐకి ఎమ్మెల్సీ సీటు ఇస్తే దశాబ్దంన్నర తర్వాత ఉభయ సభల్లో ఆ పార్టీకి ప్రాతినిథ్యం దక్కనున్నది. టీజేఎస్ కూడా అంతర్గతంగా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. పొత్తులో భాగంగా ఒక ఎమ్మెల్యే, రెండు ఎమ్మెల్సీ పదవులు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, ఆ హామీ మేరకు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల్లో ఒకటి తమ పార్టీకి కేటాయించాలని సీపీఐ నేతలు డిమాండ్ చేశారు. తర్వాత మరో ఎమ్మెల్సీ ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. ఈ అంశంపై త్వరలోనే సీఎం రేవంత్‌రెడ్డిని కలుస్తామని తెలిపారు.

# మల్క కొమురయ్యది చారిత్రాత్మక విజయం

- మోడీకి అంకితం చేస్తున్నాం
- ప్రధాని మీదున్న నమ్మకంతోనే దేశవ్యాప్తంగా బీజేపీ గెలుపు
- టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం
- కొమురయ్యకు కేంద్ర మంత్రి బండి సంజయ్ అభినందనలు

వారధి, స్టేట్ బ్యూరో:



కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన మల్క కొమురయ్యకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం అభ్యర్థి మల్క కొమురయ్యతో కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడారు. ఇంతటి చారిత్రాత్మక విజయాన్ని అందించిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు చెప్పారు. ఇది మామూలు విజయం కాదు.. మల్క కొమురయ్య ఐదు వేలకు పైగా ఓట్ల తేడాతో విజయం సాధించడం చాలా గొప్ప విషయమన్నారు. మోడీ మీదున్న నమ్మకమే దేశ వ్యాప్తంగా బీజేపీ విజయానికి బాటలు వేస్తోందని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల కోసం మల్క కొమురయ్య కృషి చేస్తారు.. ఇది నా హామీ అని బండి సంజయ్ భరోసా ఇచ్చారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) చిన్నది కాదు.. తపస్ చిన్న సంస్థ అని మాట్లాడిన అందరి చెంప చెల్లుమనేలా ఉపాధ్యాయులు తీర్పు ఇచ్చారని అన్నారు. కొమురయ్య విజయానికి కృషి చేసిన బీజేపీ కార్యకర్తలకు బండి సంజయ్ సెల్యూట్ చేశారు. ఉపాధ్యాయులు కొమురయ్య మీద పెట్టుకున్న విశ్వాసాన్ని తప్పకుండా నిలబెట్టుకుంటారని అన్నారు. ఈ విజయాన్ని ఉపాధ్యాయులకు, నరేంద్ర మోడీకి అంకితం చేస్తున్నట్లు బండి సంజయ్ ప్రకటించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటైనా బీజేపీ కార్యకర్తలు వెనక్కి తగ్గకుండా గెలిపించారని కొనియాడారు. ఇదే ఊపులో గ్రాడ్యుయేట్ ఎన్నికల్లోనూ గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కిషన్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణలో బీజేపీ బలమైన శక్తిగా ఎదుగుతోందని అన్నారు.

# అనోరాకు ఆస్కార్..

- ఉత్తమ చిత్రం, ఉత్తమ నటి సహా 5 అవార్డులు
- రికార్డు సృష్టించిన దర్శకుడు సీన్ బేకర్
- అమెజాన్ ప్రైమ్ వీడియోలో అందుబాటులోకి

వారధి, నేషనల్ బ్యూరో:



2025 ఆస్కార్ వేదికపై ఎక్కువసార్లు వినిపించిన పేరు 'అనోరా'. ఈ సినిమా ఏకంగా 5 విభాగాల్లో అవార్డులు దక్కించుకొని అందర్నీ ఆశ్చర్యపర్చింది. ఆస్కార్ వేదికపై ఒకే చిత్రానికి నాలుగు (ఉత్తమ చిత్రం, ఎడిటింగ్, స్క్రీన్ ప్లే, దర్శకుడు) అవార్డులు అందుకున్న వ్యక్తిగా దర్శకుడు సీన్ బేకర్ రికార్డు సృష్టించారు. హాలీవుడ్‌లో భారీ బడ్జెట్, ఫుల్ యాక్షన్ జానర్ సినిమాలు రాజ్యమేలుతున్న ఈ రోజుల్లో డిఫరెంట్ స్టోరీతో తెరకెక్కిందే ఈ 'అనోరా'. సీన్ బేకర్ ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. రొమాంటిక్ కామెడీ డ్రామా జానర్‌లో ఈ సినిమా తెరకెక్కించిది. మైకీ మ్యాడిసన్, మార్క్ ఎడిల్జియన్, యురా బోరిసావ్ ప్రధాన పాత్రల్లో నటించారు.ఈ కథ 23ఏళ్ల 'అని' అనే వేశ్య చుట్టూ తిరుగుతుంది. బ్రూక్లిన్‌లో నివసించే అని, వృత్తిలో భాగంగా ఓ రోజు రష్యన్ ఒలిగార్క్ కుమారుడు వన్యను కలుస్తుంది. అనిపై ప్రేమను పెంచుకున్న అతడు, రహస్యంగా ఆమెను వివాహం చేసుకుంటాడు. ధనవంతుల కుమారుడు వేశ్యను వివాహం చేసుకోవడం వల్ల అంతటా చర్చకు దారితీస్తుంది. చివరకు రష్యాలో నివసిస్తోన్న వన్య తల్లిదండ్రులకు ఈ విషయం తెలుస్తుంది. తమ కుమారుడు అమాయకుడని, మాయమాటలు చెప్పి వివాహం చేసుకున్నావంటూ వారు ఆమెను నిందిస్తారు. తమ కుమారుడిని వదిలేస్తే 10 వేల డాలర్లు ఇస్తామని ఆశ చూపిస్తారు. మరి, అని వారిచ్చిన ఆఫర్‌ను స్వీకరించిందా? వన్యను వదిలేసిందా? చివరకు ఆమె జీవితం ఎలాంటి మలుపులు తిరిగింది? అనేదే సినిమా.

**రూ.350 కోట్ల వసూళ్లు**

గతేడాది అక్టోబర్‌లో రిలీజైన ఈ సినిమాను సుమారు 6 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.52 కోట్లు)బడ్జెట్‌తో రూపొందించగా, 41 మిలియన్ డాలర్లు (దాదాపు రూ. 358కోట్లు) అందుకుని కలెక్షన్లలో రికార్డులు సృష్టించింది. ఇది సీన్ బేకర్ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు (గ్రాస్) సాధించిన సినిమాగా నిలిచింది.





# కొడుకు కాదు.. కాల యముడు

మొదటిపేజీ తరువాయి

సంగారెడ్డి జిల్లాలో కలకలం రేపింది.

వివరాల్లోకి వెళ్తే.. సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపల్ పరిధి డివినో విల్లాస్ లో జరిగింది ఈ దారుణ ఘటన. తాగుడుకు బానిస అయిన నవారు కార్తీక్ రెడ్డి (26) తల్లి రాధిక (52) పై కత్తితో దాడి చేశాడు. ఆస్తి తనపేరున రాయాలని, అడిగినంత డబ్బు ఇవ్వాలని తాగుడు మత్తులో కన్న తల్లి అని మరిచి చంపేశాడు. ఆస్తిని తనకి రాసి ఇచ్చేమని మద్యం మత్తులో కన్న తల్లిని కత్తితో పొడిచాడు. ఒక దగ్గర కాదు.. ఏకంగా 20 చోట్ల కత్తితో పొడిచి తల్లిని చంపాడు. స్థానికులు వెంటనే గమనించి ఆమెను ఆసుపత్రికి తరలించారు. కానీ ప్రయోజనం లేకపోయింది. చికిత్స తీసుకుంటూనే ఆ తల్లి మృతి చెందింది. మద్యానికి బానిసై ఆస్తికోసం కుటుంబ సభ్యులతో తరచూ గొడవపడుతూ ఉండేవాడని, సోమవారం (మార్చి3) ఉదయం దారుణానికి పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని నిందితున్ని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com




# నల్లమలలో కారు చిచ్చు.. వేలాది ఎకరాల్లో అగ్నికి హాహుతైన నల్లమల్ల అడవి

**వారధి న్యూస్ నాగర్ కర్నూల్ బ్యూరో:**

నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ అటవీ ప్రాంతంలో ఆదివారం రాత్రి దోమల పెంట అటవీ ప్రాంతంలో పరిధిలో కారు చిచ్చురాజుకుంది. దోమలపెంట గ్రామానికి సుమారు 10 కి. మీ దూరంలో శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారికి కుడి వైపున అతి సమీపంలో కూతవేటు దూరం ముందు భాగంలో వందలాది హేక్టర్లలో అడవి అగ్నికి హాహుతి అయింది.
ఈ మంటలతో అడవిలో ఉన్న వణ్య ప్రాణులు అల్లాడుతూ ఎక్కడకు పరుగులు తీస్తున్నాయో తెలియదు. అలాగే అడవిలో ఉన్న వివిధ మొక్కలు, వన ములికలు పూర్తిగా వినాశనం అయ్యాయి. అడివిలో జరిగే కార్చిచ్చు సంఘటనలు గుర్తించే అటవీశాఖ షాట్ లైట్ ప్రస్తుతం కార్చిచ్చు ప్రమాదలను పసికట్టం లేదా అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ ప్రమాదంను నిలుపుదల అరికట్టకపోతే నల్లమలలో అటవీ వందల కొలది హేక్టర్ల అడవి కాలే ప్రమాదం ఉందని జంతు ప్రకృతి ప్రేమికులు ఆందోళనచేస్తున్నారు.



# గంగమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**వారధి న్యూస్, పాపన్నపేట:**

మండలం పరిధి లోని చిత్రియాల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గంగమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి సోమవారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా గంగమ్మ దేవాలయం ప్రాంగణంలో బోరును ఎమ్మెల్యే కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, శెట్టి శ్రీకాంత్, గోవింద్ నాయక్, ప్రశాంత్ రెడ్డి, గౌస్, కుమ్మరి విట్టల్, ఆకుల శ్రీనివాస్, రఘు, కైరొద్దీన్, భుపాల్, లక్ష్మీనారాయణ, నర్సింలు, శేఖయ్య తదితరులు పాల్గొన్నారు.




# పార్టీ కోసం కష్టపడ్డా వారికే పదవులు

- ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి

**వారధి న్యూస్, నారాయణ పేట :**

కాంగ్రెస్ పార్టీ ని అధికారంలోకి తీసుకోని రావడానికి ఎంతో కష్టపడి పనిచేసిన కార్యకర్తలకే పదవులు ఇస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు.సోమవారం రోజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం దగ్గర నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే చిట్టెంపర్నిక రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి డిసీసీ అధ్యక్షులు కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి అధ్యక్షతన వహించారు జిల్లా పంచాయతీ రాజ్ సంఘటన్ రివ్యూ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పంచాయతీ రాజ్ సంఘటన్ అధ్యక్షులు రాచమల్లు సిద్దేశ్వర్ మరియు నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి లు హాజరై మాట్లాడారు.గత ప్రజా వ్యతిరేక పాలన లో పార్టీ పరంగా కొట్లాడి పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరిని గుర్తించాలని కొత్తగా వచ్చిన టిపిసిసి ఇంచార్జి మీనాక్షి నటరాజన్ సూచించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ద్వారా నేరుగా గ్రామ పంచాయతీలకు నిధులు అందించాలని భావించి అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ ఐదు అంచెల విధానాన్ని దేశ తట ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. కానీ గత పదేళ్లలో రాష్ట్రంలోని బీఆర్ఎస్, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాలు గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించకుండా గ్రామ పంచాయతీలు నిర్లక్ష్యానికి గురయ్యాయి అన్నారు. టిఆర్ఎస్ బిజెపి పార్టీలు ఇటు రాష్ట్రాన్ని అటు దేశాన్ని అప్పుల కుప్పగా మార్చరన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తున్నారని,ఆరు గ్యారెంటీ పథకాలలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఉపయోగపడే విధంగా పథకాలు అమలు చేస్తున్నారన్నారు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయాలని సూచించారు రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కష్టపడ్డ వారికే టికెట్లు ఇచ్చి వారిని గెలిపించే బాధ్యత తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయ్ కుమార్, మద్దూర్ పిఎసిఎస్ చైర్మన్ జి నరసింహ,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ప్రసన్నారెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు శివకుమార్, ఇలా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎండి గౌస్, వివిధ మండలాల అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎండి సలీం,జి. సుధాకర్ నరహరి,కోట్ల రవీందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, యూసఫ్ తాజ్, జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# ఎస్ఎల్బీసీ సొరంగమార్గంలో వేగంగా సహాయక చర్యలు

- కన్వేయర్ బెల్ట్ పనులు వేగవంతం
- సహాయక బృందాల అధికారులతో సమీక్ష
- ఎస్ ఎల్ బి సి ప్రమాద ప్రదేశంలో ఉన్న మట్టిని తొలగించేందుకు కన్వేయర్ బెల్టు పనులను వేగవంతం చేసినట్లు వివరించారు





**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో :**

ఎస్ ఎల్ బి సి టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్ లో పాలుపంచుకుంటున్న బృందాల అధికారులతో సోమవారం డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, టన్నెల్ ఇన్ లెట్ ఆఫీస్ వద్ద సమీక్ష సమావేశం నిర్వహించారు.శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ప్రాజెక్టు (ఎస్ఎల్బీసీ)లో సొరంగం లో జరుగుతున్న సహాయక చర్యలపై డిజాస్టర్ అండ్ మెనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్, టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఆలీ,నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, కల్నల్ పరీక్షిత్ మెహ్రా, ఎన్డీఆర్ఎఫ్ అధికారి ప్రసన్న, హైడ్రా, సింగరేణి మైన్స్ రెస్క్యూ, ఎస్డీఆర్ఎఫ్ అధికారి, ఫైర్ సర్వీసెస్, దక్షిణ మధ్య రైల్వే ప్లాస్మా కట్టర్స్, ర్యాట్ మైనర్స్ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కన్వేయర్ బెల్ట్ మరమ్మత్తు పనులు వేగవంతం చేసి ఎస్ఎల్బీసీ ప్రమాద ప్రదేశంలో ఉన్న మట్టిని తొలగించేందుకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. డీ-వాటరింగ్ ప్రక్రియ వేగంగా కొనసాగుతుందని, రెస్క్యూ ఆపరేషన్లో పాలుపంచుకుంటున్న బృందాల అధికారులతో డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్ ప్రమాద ప్రదేశంలో జరుగుతున్న సహాయక చర్యలకు ఎదురవుతున్న సమస్యలపై విశ్లేషించారు. సహాయక చర్యల్లో పాల్గొంటున్న 12 సంస్థలకు సంబంధించిన బృందాలతో అధికారులు సహయక చర్యలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ , చేపట్టాల్సిన చర్యలపై ప్రత్యేక అధికారులతో సలహాలు, సూచనలు తీసుకుంటూ అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ప్రత్యేక నిపుణుల పర్యవేక్షణలో సొరంగంలో మట్టి, బురద, కాంక్రీట్ శిథిలాలను తొలగించేందుకు అవసరమైన అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినయోగించడానికి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎస్ఎల్బీసీ సొరంగంలోకి మీద నుంచి, ఇరువైపుల నుంచి నీరు రాకుండా... అలాగే సొరంగంలో ఇప్పటికే నిలువ ఉన్న నీటిని తొలగించే ప్రక్రియను వేగవంతం చేశారు. దీనికోసం ప్రత్యేకంగా యంత్రాలు నిరంతరం పని చేస్తున్నాయని అధికారులు వివరించారు.



# బీఎస్పీ ఆధ్వర్యంలో బీసీ హాస్టల్ సందర్శన

- బి ఎస్పి పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం హనుమంతు

**వారధి న్యూస్ మహబూబ్ నగర్,**

కోయిలకొండ మండలంలో ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బిసి హాస్టల్ ని బి ఎస్ పి పార్టీ గడ్డం హన్మంతు సందర్శించారు అక్కడి పరిసరాలు అలాగే ఆహార పదార్థాలు స్నాక్స్ పళ్ళు గుడ్లు సరి అయిన టైం కి అందిస్తున్నారని లేదా అని తెలుసుకున్నారు అలానే మహాత్మా జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే గురించివిద్యార్థులకు వివరించి చెప్పరు. ఆహార పదార్థాలలో ఎలాంటి లోపం ఉన్న తమకు సమాచారం ఇవ్వమని కోరాడు. హాస్టల్లో ఉన్న వర్కర్స్ కు ఆహార పదార్థాలలో ఎలాంటి లోపం ఉన్న కఠినమైన చర్యలు తీసుకునెల చేయాలని అధికారులను కోరారు .హాస్టల్ యిటువంటి సమస్య ఎదురైనా మీకు అందుబాటులో ఉంటా అని విద్యార్థులకు చెప్పి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నరు



# గోనయో ఫౌండేషన్ తరపునా 10 వ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు మరియు పెన్నుల పంపిణీ

**వారధి న్యూస్ మహబూబ్ నగర్,**

జడ్చర్ల నియోజకవర్గం లోని రాజాపూర్ మండలంలో పలు గ్రామాలలో మరియు మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు గోనయో ఫౌండేషన్ తరపున 1000 ప్యాడ్లు మరియు 1000 పెన్నులు పంపిణీ . గోనయో ఫౌండేషన్ తరపున ప్యాడ్స్ మరియు పెన్స్ ఇవ్వడం జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా రాజాపూర్ మండల్ ఎంఈఓ సుధాకర్ హాజరు కావడం జరిగింది.
ఎం ఈ ఓ సుధాకర్ మాట్లాడుతూ ఇలాగే నిరంతరం సమాజం కొరకు సమాజంలో అనేక కార్యక్రమాలు చేస్తున్న గోనయో బృందాన్ని మరియు చదువుతున్న విద్యార్థులని ప్రోత్సహిస్తూ. అలాగే విద్యార్థుల భవిష్యత్తు ఉద్దేశిస్తూ మాట్లాడడం జరిగింది. ఇందులో భాగంగా రాజాపూర్ మండల్ బిజెపి అధ్యక్షుడు కాటిపాగ ఆనంద్ కూడా పలు పాఠశాలలలో గోనయో తరుపున చేసిన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోనయో సభ్యులు సూరిబాబు గౌడ్. హనుమ గళ్ళ బాలరాజు. నరసింహులు. రవీందర్. శ్రీధర్ హరీష్ మణికంఠ సతీష్ చారి మరియు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణికి 25 ఫిర్యాదులు

**వారధి న్యూస్ నారాయణపేట**

సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి 25 ఫిర్యాదులు అందాయి అన్ని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఆర్. డి. ఓ. రాంచందర్, ఎ. ఓ. జయసుధ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన అభిమన్యు రెడ్డి


**వారధి న్యూస్ మహబూబ్ నగర్,**

జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండల పరిధిలోని కొర్ర తండా చెందిన కీ. శే. కొర్ర గెగ్యా కుమారుడు వినోద్ వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ పార్టీ యువ నేత చించోడు అభిమన్యు రెడ్డి. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు. యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాయితీ అవకాశాన్ని ఉపయోగించుకోండి

- మున్సిపల్ కమిషనర్

**వారధి న్యూస్_ఆత్మకూరు**



పురపాలక సంఘం ప్రజలు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఎల్ ఆర్ ఎస్ 25% తగ్గింపు రాయితీ, మార్చి 1, 2025 నుండి ,మార్చి 31,2025 వరకు ఉన్నది. కావున 2020 సంవత్సరంలో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్లాట్లు యజమానులు, మార్చి 31 వరకు ఫీజు చెల్లించి 25 శాతం రాయితీ పొందగలరని కమిషనర్ శశిధర్ పేర్కొన్నారు.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com




# నూతన ఉపాధ్యాయులు ప్రేరణ శిక్షణ కార్యక్రమాన్ని తరగతి గదులకు తీసుకెళ్లండి


▸ కలెక్టర్ సిక్త పట్నాయక్

వారధి న్యూస్ నారాయణపేట

నారాయణపేట నందు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు నిర్వహించిన జిల్లా స్థాయిలో నూతన ఉపాధ్యాయులకు మూడు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి కలెక్టర్, శ్రీమతి సిక్తా పట్నాయక్ హాజరై విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంపొందించడంలో నూతన ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైందని టెక్స్ట్ బుక్ ను,హ్యాండ్ బుక్కును, వర్క్ బుక్ ను అలైన్ చేస్తూ వెనుకబడిన విద్యార్థులు విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ జిల్లాను ఎస్ ఎల్ ఎస్ కార్యక్రమంలో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలియజేశారు. జిల్లాలోని కొంతమంది ఉపాధ్యాయులు పనితీరు విన్నుత్నంగా ఉందని అట్టి ఉపాధ్యాయులను ప్రశంసిస్తూనే, ఇటీవల నిర్వహించిన మిడ్లైన్ పరీక్షలో విద్యార్థుల ఫలితాలు మరింత ఆశ జనకంగా ఉండాల్సిందని , ఇకనుంచి తప్పనిసరిగా పాఠశాల సందర్శన సమయంలో తరచుగా మిమ్మల్ని కలుస్తుంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రేరణాత్మకమైన తన అనుభవాలను పంచుకుంటూ, ఉపాధ్యాయ వృత్తి యొక్క గొప్పతనాన్ని రాజేశ్వర్ జిహెచ్ఎం వేపూర్ చెప్పారు. డిఈవో గోవిందరాజులు మాట్లాడుతూ ఏ రకమైన బోధనా పద్ధతి తరగతికి సరిపోతుందో అందుకు అనుగుణంగా పలు ఉదాహరణలు తీసుకొని బోధించాల్సిన అవసరం ఉందని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ అధికారి మరియు కోర్స్ డైరెక్టర్ విద్యాసాగర్, కోర్సు కోఆర్డినేటర్ కృష్ణారెడ్డి, మద్దూర్ ఎంఈఓ బాల కిష్టప్ప , ఏ ఎస్ ఓ శ్రీనివాస్, వివిధ సబ్జెక్టుల డిఆర్పీలు శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, రాఘవేంద్ర, విశ్వనాథ్ రెడ్డి, సుధీర్, అపర్ణ, శశిధర్ రెడ్డి, అనిత , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి

పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామంలో జరిగిన కార్తీక్ శ్రావణి రిసెప్షన్ కార్యక్రమానికి సోమవారం మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఇదే గ్రామానికి చెందిన బోయ నాగన్న ఇటీవలే మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని కుటుంబసభ్యులకు పరామర్శించి ఓదార్చారు. మృతుని కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో జ్ఞానేశ్వర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు మేకల కర్రెస్వామి,వల్లపురెడ్డి దిలీప్ రెడ్డి,ఎద్దుల సాయినాథ్,టీఎన్ ఎల్లారెడ్డి,సహదేవుడు,సోషల్ మీడియా కన్వీనర్ వడ్డె రమేష్,వడ్డే శ్రీనివాసులు, సురేష్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ లోక్ అదాలత్ ను

# సద్వినియోగం చేసుకోవాలి

▸ జిల్లా ఎస్పీ డి జానకి ఐ పీఎస్

వారధి న్యూస్ మహబూబ్ నగర్,



వివాదాలు ఒకసారి ప్రారంభమైతే, జీవితాంతం కొనసాగుతూనే ఉంటాయి. కానీ, వాటిని త్వరగా పరిష్కరించుకోవాలని నిర్ణయించుకుంటే, శాంతి సాధ్యమవుతుంది. రాజీమార్గమే రాజమార్గం అనే సూత్రాన్ని అనుసరించి, వివాదాలను చక్కదిద్దుకోవడానికి జాతీయ లోక్ అదాలత్ అద్భుతమైన అవకాశం అని *జిల్లా ఎస్పీ జానకి, ఐ పిఎస్ అన్నారు. జిల్లాలో వివిధ రకాల రాజీపడదగిన కేసుల్లో ఉన్న కక్షిదారులకు విజ్ఞప్తి చేస్తూ, ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఉచిత న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో, మార్చి 8వ తేదీ వరకు మహబూబ్ నగర్ మరియు జడ్చర్ల కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది. కక్షిదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, తమ కేసులను రాజీ చేసుకోవచ్చని తెలిపారు.

**ఎలాంటి కేసులు రాజీ పడవచ్చు?**

జాతీయ లోక్ అదాలత్ ద్వారా తక్షణమే పరిష్కరించుకోవచ్చని ఎస్పీ గారు పేర్కొన్న కేసులు:

1. యాక్సిడెంట్ కేసులు
2. చీటింగ్ (మోసం) కేసులు
3. కొట్టుకున్న కేసులు
4. వివాహ బంధానికి సంబంధించిన కేసులు
5. చిన్న చిన్న దొంగతనం కేసులు
6. కరోనా సమయంలో నమోదైన కేసులు
7. డ్రంక్ అండ్ డ్రైవ్ (మద్యం మత్తులో వాహనం నడిపిన కేసులు)
8. ఇతర రాజీపడదగిన కేసులు

కోర్టుకు ఎలా హాజరు కావాలి?

1. మీకు తెలిసిన వ్యక్తులపై ఏమైనా కేసులు ఉంటే, వీటిని జాతీయ లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవడానికి ఫిర్యాదు దారుడు మరియు నిందితుడు ఇద్దరూ కోర్టుకు హాజరుకావాలి.
2. తమ ఆధార్ కార్డు తీసుకుని, సంబంధిత కోర్ట్ లేదా నిర్ణీత ప్రదేశంలో హాజరు కావాలి.
3. కోర్టులో హాజరైన వెంటనే, రాజీ ప్రక్రియను పూర్తి చేసి, కేసును పూర్తిగా ముగించుకునే అవకాశం ఉంటుంది.

జాతీయ లోక్ అదాలత్ ద్వారా లాభాలు:

కేసుల తక్షణ పరిష్కారం సంవత్సరాల తరబడి సాగే న్యాయపరమైన చికాకుల నుంచి విముక్తి

సంఖ్యాబద్ధ (ఫార్మల్) కోర్టు ప్రక్రియ అవసరం లేదు

1. లీగల్ ఫీజు, కోర్టు ఖర్చుల తగ్గింపు
2. సులభమైన, తక్కువ ఖర్చుతో కూడిన శాంతి సాధన మార్గం
3. ప్రతిరోజూ కోర్టుకు తిరగాల్సిన అవసరం లేకుండా సమస్యను ఒకే రోజు పరిష్కరించుకునే అవకాశం

జాతీయ లోక్ అదాలత్ బాధితులకు మంచి అవకాశం అని ఎస్పీ డి జానకి ఐ పి ఎస్ తెలిపారు. కేసులలో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని శాంతి, న్యాయం పొందాలని సూచించారు.

# ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

▸ జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి మొత్తం 05 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా CI, SI లకు సూచించారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదుదారులకు సూచించారు. భూములకు సంబంధించి గొడవలు పెట్టుకోరాదు అని అందరూ సామరస్యంగా మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి కోరారు. అధికారులు బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే ఫిర్యాదులు పెండింగ్లో ఉంటే వాటికి సంబంధించిన సమాచారాన్ని బాధితులకు తప్పకుండా తెలపాలని సూచించార శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు



## అన్ని అర్హతలు ఉన్న కోటకొండ ను

# మండాలంగా ప్రకటించాలి

▸ సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్

వారధి న్యూస్ నారాయణపేట

సోమవారం రోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కి వినతి పత్రాన్ని అందించారుఅన్ని అర్హతలు ఉన్న కోటకోండ ను మండలం గా ప్రకటించాలని కోరుతూ గత నెలలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా కోటకొండ ను ముఖ్యమంత్రి నోటీ నుండి ప్రకటిస్తానని అనేక సందర్భాల్లో ఎమ్మెల్యే పర్నిక రెడ్డి మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డిగ అనేక సందర్భాల్లో మీడియా ముఖంగా బహిరంగంగానే ప్రకటించారు ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాల్సి ఉండే అన్నారు. ఈ ప్రాంత ప్రజల ఆశను నిరాశ చేశారన్నారు . ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే వర్ణిక రెడ్డి నారాయణపేట జిల్లా కలెక్టర్ స్పందించి జిల్లాలోని పెద్ద గ్రామపంచాయతీ అయిన కోటకొండ ను మండల కేంద్రంగా వెంటనే ప్రకటించాలి అన్నారు. జిల్లా కలెక్టర్ గా మీరు చొరవ తీసుకొని కోటకొండ ను మండలంగా ప్రకటించాలని కోరుతూ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తు కార్యాచరణ ఉద్యమాలు చేపడతామని అన్నారు. కార్యక్రమంలో నీలి దాము ,సలీం,మౌలాలి పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబ పరామర్శ

వారధి న్యూస్_ ఆత్మకూరు.,

అమరచింత మండల పరిధిలోని సింగంపేట గ్రామంలో మంగళవారం బుల్లెద్దుల పెద్ద ప్రసాద్, అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు , మృతుడి కుటుంబాన్ని సందర్శించి భౌతిక కాయనికి పుష్ప గుచ్చం ఉంచి ,ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. మట్టి ఖర్చుల నిమిత్తం ఎండి రఫీ 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, అమరచింత పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, గ్రామ అధ్యక్షులు నర్సింలు గౌడ్, యువత మైనార్టీ నాయకులు ఎండి రఫీ,మోహన్, రంగన్న, బాలయ్య, వెంకటేష్ ,సంగే పాగా వంశీ ,గడ్డం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## యాసంగి పంటలకు సకాలంలో

# తడి అందేలా చర్యలు చేపట్టాలి

వారధి న్యూస్, వనపర్తి ప్రతినిధి :

వనపర్తి జిల్లాలో వేసిన యసంగి పంటలకు సకాలంలో తడి అందించే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. సోమవారం సాయంత్రం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి యాసంగి పంటలు, ప్రాజెక్టుల్లో ఉన్న నీటి నిల్వలు, విద్యుత్ సరఫరా, రెసిడెన్షియల్ పాఠశాలల్లో మెనూ ప్రకారం భోజనం వంటి అంశాల పై కలెక్టర్లు, ఇరిగేషన్, విద్యుత్, వ్యవసాయ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి పంటలకు సాగునీరు సరఫరాలో ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ బోర్లకు విద్యుత్ సమస్య లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అధికారులు రెసిడెన్షియల్ పాఠశాలలు తరచుగా సందర్శిస్తూ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, పారిశుధ్యం, మౌలిక సదుపాయాల చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ప్లాస్టిక్ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో గత సంవత్సరం కంటే 52 శాతం అధికంగా సాగు చేయడం జరిగిందన్నారు. గత రబీ సీజన్ లో దాదాపు 90 వేల ఎకరాల్లో వరి సాగు చేయగా ఈసారి 1.41 లక్షల ఎకరాల్లో సాగు చేయడం జరిగిందన్నారు. ఏదుల, పెబ్బేరు మండలాలకు కొంత ఇబ్బంది ఏర్పడే అవకాశం ఉందని జూరాల, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి నీరు వదిలితే సమస్య తీరుతుందన్నారు. వ్యవసాయ విద్యుత్తు కు జిల్లాలో ఎలాంటి సమస్య లేదని చెప్పారు.జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, విద్యుత్ శాఖ ఎస్. ఈ రాజశేఖర్, ఇరిగేషన్ ఎస్. ఈ. సత్యనారాయణ, ఇరిగేషన్ ఈ. ఈ లు, డి. ఈ లు, తదితరులు పాల్గొన్నారు.



# నోట్ ప్యాడ్లు పంపిణీ

వారధి న్యూస్ నారాయణపేట

ఉట్కూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నంత పాఠశాల దగ్గర లైన్స్ క్లబ్ మరియు కి.శే నర్సపొల్ల నారాయణరెడ్డి ఆమీన్పూర్ వారి జ్ఞాపకార్థం వారి కుమారులు సుధాకర్ రెడ్డి, శివారెడ్డి, రామ్ రెడ్డి, పారిజాత, పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ,పెన్నులు, స్కేలు విద్యార్థులకు పరీక్ష టైంలో ఉపయోగకరంగా ఉంటాయని పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూర్యప్రకాష్ రెడ్డి, బాల్ రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కార్యదర్శి లిఖి రఘు,మహేష్, లైన్స్ క్లబ్ సభ్యులు సత్యనారాయణ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు



## సొంత ఖర్చులతో మెటీరియల్

# అందజేసిన లెక్చరర్

వారధిన్యూస్_ ఆత్మకూరు.,

ఆత్మకూరు పట్టణంలో సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు, విద్యార్థులకు ఇంగ్లీష్ లెక్చరర్ ఏ కురుమూర్తి తన సొంత ఖర్చులతో ఎంసెట్ , టిటిసి మెటీరియల్ ను తన సొంత ఖర్చులతో ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆకస్మిక తనిఖీకి వచ్చిన జిల్లా ఇంటర్మీడియట్ అధికారి అంజయ్య ,తోటి లెక్చరర్లు ప్రిన్సిపల్ భాగ్య వర్ధన్ రెడ్డి కురుమూర్తి లెక్చరర్ ను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి విద్యార్థులు మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
GENERAL NEWS
జనరల్ న్యూస్



# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

పెబ్బేరు వారధి న్యూస్ 03

పెబ్బేరు మండలం యాపర్ల గ్రామంలో సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. కలెక్టర్ గా గీత,ఆర్ జెడిగా శివాణి, డిఇఓగా శ్రీలేఖ, ప్రధానోపాధ్యాయురాలుగా శివలక్ష్మి విద్యార్థులకు పాఠాలు బోధించారు.ఈ సందర్భంగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ స్వయం పరిపాలన ద్వారా స్కూల్ పని తీరును తమ అనుభవం ద్వార తెలుసుకుంటారని అన్నారు.విద్యార్థులకు క్రమశిక్షణ,నైతిక విలువలు పెంపొందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మోహినోద్దీన్,బాబు, స్వరాజ్యంరెడ్డి,వెంకటేశ్వర్లు, బాలమ్మ,ఈశ్వర్ రెడ్డి,శ్రీధర్, ఇందిరమ్మ,రమేష్, ఆంజనేయులు,శివాని,అనుష తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు అనుగుణంగా ఉంటేనే అనుమతులు..

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వారధి న్యూస్,వనపర్తి ప్రతినిధి :

వైద్య ఆసుపత్రులు, డయగ్నస్టిక్ సెంటర్లు నిబంధనలకు అనుగుణంగా ఉంటేనే అనుమతులు ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. సోమవారం సాయంత్రం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆధ్వర్యంలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం వనపర్తి జిల్లాలో కొత్తగా ప్రైవేట్ ఆసుపత్రులు, డయగ్నస్టిక్ సెంటర్లు, డెంటల్ ఆసుపత్రులు నెలకొల్పేందుకు అనుమతుల కొరకు పెట్టుకున్న దరఖాస్తులను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీ పరిశీలించింది. దరఖాస్తులో పొందుపరచిన విషయాలు, ఆసుపత్రుల్లో ఉన్న సదుపాయాలు, డాక్టర్ల వివరాలను కమిటీలో క్షుణ్ణంగా పరిశీలించారు. క్లినికల్ యాక్ట్ ప్రకారం అన్ని సరిగ్గా ఉన్న వాటికి అనుమతులు మంజూరు చేశారు. అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, జిల్లా వైద్య అధికారి శ్రీనివాస్, డిఎస్పీ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





# క్షయ వ్యాధిగ్రస్తుల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి :

మార్చి 17 నాటికి జిల్లాలో క్ష్యవ్యాధిగ్రస్తుల గుర్తింపు ప్రక్రియ వందశాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.సోమవారం సాయంత్రం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో క్షయవ్యాధి , మిషన్ మధుమేహ, పిల్లలకు టీకాల కార్యక్రమంపై వైద్య అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వివరిస్తూ జిల్లాలో క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న వారికి ఎక్సరే, స్పూటం పరీక్షల ద్వారా పరీక్షలు నిర్వహించి క్షయ వ్యాధి రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. వనపర్తి జిల్లాలో 1.60 లక్షల మందికి వైద్య పరీక్షలు నిర్వహించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 1.26 లక్షల మందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. దీనిని వందశాతం చేయాలని సూచించారు.ఇప్పటి వరకు జిల్లాలో 281 మంది క్షయ వ్యాధితో బాధపడుతున్న వారిని గుర్తించడం జరిగింది. క్షయ వ్యాధిగ్రస్తులతో కాంటాక్ట్ లో ఉంటూ వారికి పూర్తి చికిత్స అందించి వ్యాధి నుంచి విముక్తి కల్పించాలని సూచించారు. వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు ఇప్పటికే ఖరీదైన మొబాయిల్ ఎక్సేర్ మిషన్లు కొని ఇవ్వడం జరిగింది.మిషన్ మధుమేహ పై సమీక్షిస్తు జిల్లాలో 2.30 లక్షల మందికి మధుమేహం వైద్య పరీక్షలు నిర్వహించేందుకు లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటి వరకు లక్ష మందికి మాత్రమే పరీక్షలు పూర్తి చేయడం జరిగింది. మిగిలిన వారిని మార్చి 20 వరకు వైద్య పరీక్షలు పూర్తి చేయాలని ఆదేశించారు. మధుమేహం పై ప్రజల్లో అవగాహన కల్పించాలని, ఎలాంటి ఆహార పదార్థాలు తీసుకోవాలి, ఎలాంటి పానీయాలు తీసుకోవాలి అనే విషయాల పై అవగాహన కల్పించి జిల్లాలో మధుమేహం వ్యాధిగ్రస్తుల సంఖ్య తగ్గించాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు 23 వేల మంది మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉన్నట్లు గుర్తించడం జరిగింది. పిల్లలకు సమయానుసారం ఇవ్వాల్సిన టీకాలు సకాలంలో ఇవ్వాలని సూచించారు. పిల్లలకు ఇవ్వాల్సిన టీకాలు ఏ ఒక్కటి పెండింగ్ ఉండకూడదని ఆదేశించారు. కొన్ని గ్రామాల్లో టీకాలు ఇవ్వడంలో లక్ష్యం సాధించకపోవడం పై మెడికల్ అధికారులను ప్రశ్నించారు. గర్భిణీలకు సకాలంలో ఏ.ఎన్.సి. నమోదు చేయించడం, వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలో సుఖ ప్రసవాలు జరిగేవిధంగా కృషి చేయాలని ఆదేశించారు. గర్భిణీల నమోదు సరిగ్గా చేయని ఆశా వర్కర్ల పై చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పోలియో రహిత సమాజం కొరకు వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ క్యాలెండర్ ను వైద్య సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. జిల్లా వైద్య అధికారి డా.శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. సాయినాథ్, డా. పరిమళ, డా. రామచంద్ర రావు, మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



# నిధుల పేరిట హంగామా చేసిన కాంగ్రెస్

- శంకుస్థాపన చేసింది రూ.550 కోట్లకే..
- కిషన్ రెడ్డి మీద ఆరోపణలు చేస్తే సహించం..
- కేంద్రం సహాయం లేకపోతే అభివృద్ధి అసాధ్యం
- ఎస్ ఎల్ బి సి ప్రమాదంపై నిర్లక్ష్య వైఖరి
- మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షులు డి నారాయణ

వారధి న్యూస్, వనపర్తి ప్రతినిధి :

జిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో సోమవారం జరిగిన పట్టణ కమిటీ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ₹1000 కోట్ల నిధుల పేరిట హంగామా సృష్టించినా, ₹550 కోట్లకే శంకుస్థాపనలు పరిమితమయ్యాయని విమర్శించారు. ఈ పనులు ఎంత కాలంలో పూర్తవుతాయో వెల్లడించకపోవడం విడ్డూరమని వ్యాఖ్యానించారు.

**కిషన్ రెడ్డిపై విమర్శలను ఖండిస్తున్న బిజెపి**

కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బిజెపి తీవ్రంగా ఖండిస్తోందని డి. నారాయణ తెలిపారు. సాధారణ రైతు కుటుంబం నుంచి ఢిల్లీ స్థాయికి ఎదిగిన కిషన్ రెడ్డిపై విమర్శలు చేయడం అనుచితమని, "ఓటుకు నోటు" కేసులో ఏ క్షణమైనా తీర్పు వస్తే రేవంత్ రెడ్డికి జైలు తప్పదని హెచ్చరించారు.

**ఎస్ఎల్బీసీ ప్రమాదంపై సీఎం నిర్లక్ష్య వైఖరి**

ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదంలో 8 మంది కార్మికులు గల్లంతై వారం రోజులు అవుతున్నా, బాధిత కుటుంబాలను పరామర్శించేందుకు ముఖ్యమంత్రికి సమయం లభించకపోవడం దురదృష్టకరమని డి. నారాయణ ఆరోపించారు. రాష్ట్రంలో చేపట్టిన ₹550 కోట్ల అభివృద్ధి పనుల్లో కేంద్ర ప్రభుత్వం వాటా ఉందని గుర్తు చేశారు.

**కేంద్ర సహాయం లేకపోతే అభివృద్ధి అసాధ్యం**

బిజెపి జిల్లా నాయకులు మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహాయంతోనే రాష్ట్రంలో పలు ప్రాజెక్టులు మంజూరయ్యాయని వివరించారు. ముఖ్యంగా,

**మామునూరు ఎయిర్పోర్టు**

రీజినల్ రింగ్ రోడ్డు (దక్షిణ భాగం)

హైదరాబాద్ మెట్రో విస్తరణ

గిరిజన విశ్వవిద్యాలయం

రామగుండం ఎరువుల కర్మాగారంపసుపు బోర్డు వంటి ప్రాజెక్టులు కేంద్ర ప్రభుత్వ మద్దతుతోనే సాధ్యమయ్యాయని గుర్తు చేశారు. రైతు రుణమాఫీ కోసం పది వేల కోట్ల అప్పుకు కేంద్ర ప్రభుత్వ గ్యారెంటీ కోసం రేవంత్ రెడ్డి కిషన్ రెడ్డి ఇంటికి వెళ్లి బతిమిలాడిన విషయాన్ని మరవొద్దని ఆయన సూచించారు.

**రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలి**

కిషన్ రెడ్డిపై చేసిన అసత్య ఆరోపణలను ఉపేక్షించబోమని, వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కోఆర్డినేటర్ చిత్తారి ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్, జిల్లా కోశాధికారి బాసెట్టి శ్రీను, జిల్లా ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి, వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు, ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షుడు కుమార్, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు గడాల గోపీనాథ్ యాదవ్, పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నవీన్ చారి, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.




# మహిళలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- వి రజని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్

**ఫోటోలు**

1) సదస్సులో మాట్లాడుతున్న వి రజని
2) కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు
3) విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ లను గురించి వివరిస్తున్న వి రజని

మహిళలు అన్ని రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ న్యాయమూర్తి వి రజని అన్నారు. సోమవారం కొత్తకోటలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాలికలకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది ఈ సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముగారిని ఆదర్శంగా తీసుకొని మహిళలు అత్యున్నతమైన స్థాయికి ఎదగాలి అని సూచించారు సమాజంలో ఎదురయ్యే ఎటువంటి సమస్యలను అయినా ఎదుర్కొని మహిళలు వారి జీవిత ఆశలను నెరవేర్చుకోవాలని కోరారు అన్ని వర్గాల బాలికలకు మహిళలకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఉచిత న్యాయ సేవలు అందిస్తుంది అని తెలియజేశారు కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమైన చట్టాలను వివరించడంలో భాగంగా బాల్యవివాహాల చట్టం ఫోక్సో యాక్ట్ బాల కార్మికుల చట్టం మోటారు వెహికల్ చట్టం గురించి తెలియజేశారు ఉచిత న్యాయ సలహాలు కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణయ్య డిప్యూటీ లార్డ్స్ జీ ఉత్తరయ్య ప్రధానోపాధ్యాయురాలు నిర్మలాదేవి మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు



# రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో పనిచేస్తున్న ఉద్యోగులకు HRA 24 శాతం హెచ్ ఆర్ ఏ ఇవ్వాలి

- తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రంగారెడ్డి జిల్లా ప్రతినిధుల డిమాండ్
- జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రం అందజేత

వారధి న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:

కొంగరకలాన్ లోని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కాంప్లెక్స్ లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లిస్తున్న హెచ్ ఆర్ ఏను 24 శాతానికి పెంచాలని జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కె. రామారావు, కార్యదర్శి శ్రీనేష్ కుమార్ నోరి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీ డి. శ్రీధర్ బాబును ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొంగర



కలాన్ వద్ద గల రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కాంప్లెక్స్ లో వివిధ శాఖల్లో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా కలెక్టరేట్ ఉద్యోగులకు తగ్గించిన ఇంటి అద్దె బత్యాన్ని 24 శాతంకు కు పెంచాలని ఆయన్ని కోరారు. హెచ్ ఆర్ ఏ తగ్గింపుతో గత రెండు సంవత్సరాలనుండి కొంగరకాలన్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఆర్థికంగా చాలా నష్టం జరిగిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం తమ ప్రమేయం లేకుండానే నగరం నడిబొడ్డున లకడికాపూల్ లో ఉన్న కలెక్టరు ఆఫీసును మరియు ఇతర జిల్లా కార్యాలయాలను కొంగరుకలాన్ కు మార్చిందని మంత్రికి చెప్పారు. దీంతో సుమారుగా 600 మంది ఉద్యోగులు అనేక వ్యయ ప్రయాశాలకు ఓర్చి నగరం నుండి కొంగర కలా న్ కలెక్టరేట్ కు వస్తున్నారని పేర్కొన్నారు. కొంగరకలాన్ కలెక్టరేట్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు గత ప్రభుత్వం ఇంటి అద్దె బత్యాన్ని 24 శాతం నుండి 11 శాతానికి తగ్గించ్చిందని, కావున కొంగర కాలాన్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు వారికి వచ్చే ఇంటి అద్దె బత్యాన్ని 24% శాతానికి పెంచాలని మంత్రి శ్రీధర్ బాబుకు టిజివో జిల్లా ప్రతినిధులు వివరించారు. దీనిపై జిల్లా ఇంచార్జ్ మంత్రి సానుకూలంగా స్పందించి.. పరిశీలించి ఉద్యోగుల కు తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని టిజివో నాయకులు రామా రావు, శ్రీనిష్ కుమార్ తెలిపారు.



# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

- ఆర్జీ 1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్.

వారధి న్యూస్ ,గోదావరిఖని:

అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని సోమవారం జిఎం కార్యాలయం లో మహిళా ఉద్యోగినులు,సేవా సమితి శిక్షకులతో జిఎం ఆర్జీ 1 సేవా అధ్యక్షురాలు శ్రీమతి అనిత లలిత్ కుమార్ అధ్వర్యంలో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆర్జీ 1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ మును పురస్కరించుకొని సింగరేణి మహిళాఉద్యోగస్తులకు, గృహిణులకు,మహిళలకు వివిధ ఆటల పోటీలు స్థానిక జి.యం కాలని గ్రౌండ్ గోదావరి కళా ప్రాంగాణం లో ఈనెల 6 న గురువారం మధ్యానం.3.00 గం.లకు నిర్వహింపబడునని తెలిపారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని ఈనెల 8 శనివారం ఉదయం. 10.00 గం.లకు ఆర్.సి.ఓ.ఎ క్లబ్ లో అత్యుత్తమ సేవలందించిన మహిళలకు సన్మానం,మహిళలచే పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటిలలో గెలుపొందిన మహిళలకు బహుమతుల ప్రధానం ఉంటుందని తెలిపారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిజియం పర్సనల్ కిరణ్ బాబు,సీనియర్ పి.ఓ హన్మంత రావు,సేవా జాయింట్ సెక్రటరి బినా సింగ్,ఎ.ఐ.టి.యు.సి ప్రతినిది శ్రీమతి పద్మ,కోఆర్డినేటర్లు తిరుపతి,రవికుమార్ సేవా శిక్షకులు పాల్గొన్నారు.




# మధ్యాహ్న భోజన చెల్లింపులు
# ఆన్ లైన్ ద్వారా చెల్లిస్తాం

- పెద్దపెల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టు
- వీడియో కాన్ఫరెన్స్ లో విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ

వారధి న్యూస్, పెద్దపల్లి ప్రతినిధి:

ఆన్ లైన్ ద్వారా మధ్యాహ్న భోజన చెల్లింపులకు చర్యలు తీసుకుంటున్నామని విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి విద్యాశాఖ కార్యదర్శి యోగితా సంచాలకులు నరసింహారెడ్డితో కలిసి మధ్యాహ్న భోజన పథకం బిల్లుల చెల్లింపుపై జిల్లా కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్దపల్లి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ మాట్లాడుతూ ట్రెజరీ ద్వారా మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపు ప్రక్రియ ఆలస్యం అవుతుందని, నేరుగా ఆన్ లైన్ నుంచే మధ్యాహ్న భోజనం బిల్లులు చెల్లించేందుకు గల అవకాశాలను విద్యాశాఖ పరిశీలిస్తుందన్నారు. రాష్ట్రంలో ముందస్తుగా పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఆన్ లైన్ బిల్లులో చెల్లింపు ప్రారంభిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ రెండు జిల్లాలలో ముందుగా ఒక మండలాన్ని ఎంపిక చేసుకుని, నెలరోజుల పాటు ఆ మండలం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన బిల్లులను ఆన్ లైన్ ద్వారా త్వరితగతిన చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు నుంచి వచ్చే ఫలితాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా ఆన్లైన్ చెల్లింపులు జరపడానికి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# శివాలయ భూముల జోలికొస్తే ఊరుకునేది లేదు

- తోకల శ్రీనివాస్ రెడ్డి

వారధి న్యూస్, గండిపేట్:

గండిపేట్ మండల పరిధిలోని నార్సింగి మున్సిపాలిటీ గౌలిదొడ్డి వీర శివ లింగాయత్ గౌలి శివుని దేవాలయ ప్రాంగణంలో ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జాకు పాల్పడుతున్నారని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఆలయాన్ని సందర్శించారు. స్థానికంగా ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి కాంపౌండ్ వాల్ నిర్మిస్తున్నట్లు ఆయన గుర్తించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలను పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆలయ భూములు రెండు ఎకరాల వరకు ఆక్రమణకు గురైందని నిర్మాణాల సైతం నిర్మిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూమిని తిరిగి దేవాలయానికి కేటాయించాలని లేనియెడల ఎంత దూరమైనా వెళ్తామని హెచ్చరించారు. అవసరమైతే చుట్టుపక్కల పట్టాదారులతో చర్చిస్తామని వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఆదిత్య రెడ్డి, నార్సింగి మున్సిపాలిటీ ముఖ్య నాయకులు బిక్షపతి యాదవ్, రాజేష్, శివ రాజు, జైదీప్, బల్వంత్ రెడ్డి, అనిల్ రెడ్డి, శ్రీకాంత్, తలారి చిన్న, శంకర్ రెడ్డి, శివ లింగాయత్, దేవాలయ కమిటీ సభ్యులు, అధ్యక్షులు మహాగౌలి రామోజీ, ఉపాధ్యక్షులు సింధు కందకర్, జనరల్ సెక్రటరీ బాజీరావు, చంద్రకాంత్, సుభాష్‌రాను, మంగప్ప, స్థానిక యువకులు, బస్తీవాసులు పాల్గొన్నారు.




# బైక్ ను ఢీకొన్న కారు..
# ప్రమాదంలో భర్త మృతి

- భార్య పరిస్థితి విషమం..
  కుమారుడికి గాయాలు

వారధి న్యూస్, ఇబ్రహీంపట్నం:

వేగంగా వచ్చిన కారు బైకును ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన మంచాల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆగపల్లి సాగర్ రహదారిపై సోమవారం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం వివరాలు.. నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలంలోని ఎరగండ్లపల్లి గ్రామానికి చెందిన మైలారం జంగయ్య (27) అతని భార్య పిల్లలతో ఆగపల్లి నుండి ఇబ్రహీంపట్నం వైపు బైక్ (టీఎస్07హెచ్ జే3603)పై వస్తుండగా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని గురునానక్ కాలేజ్ సమీపంలో సాగర్ హైవేపై నగరం నుండి అతివేగంగా వచ్చిన కారు (టీఎస్07హెచ్ వి0796) అదుపుతప్పి ఢీకొని సాగర్ రహదారి పక్కగా ఉన్న చెట్ల పొదల్లోకి ఏడ్చుకెళ్ళింది. ఈ సంఘటనలో జంగయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. అతని కుమార్తె 9 సంవత్సరాల అశ్విత కాలు విరుగగా.. భార్య పార్వతమ్మ (26)కు తీవ్ర గాయాలై పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులను హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ మేరకు ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు మంచాల సీఐ మధు తెలిపారు.

# ఇచ్చిన హామీలను విస్మరించిన అసమర్థ సీఎం రేవంత్ రెడ్డి

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

వారధి న్యూస్, మహేశ్వరం ప్రతినిధి:



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతున్నా ఎన్నికలో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేరచ్చ లేదని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు. సోమవారం మీర్ పేట్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బడంగ్ పేట్, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన అర్హులైన వారికి కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారాక్ చెకులను అందజేశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు 14 నెలలు అవుతున్నా ఏ ఒక్క హామీని నెరవేర్చిన దాఖలాలు లేవన్నారు. అధికారం కోసం ప్రజలకు అమలు కానీ హామీలను ఇచ్చి, ఇప్పుడు దాటవేయడం దారుణమన్నారు. రుణమాఫీ సగం మంది రైతులకు ఇంకా కాలేదన్నారు. ప్రకటనలు గంభీరంగా ఉంటాయని, అమలు మాత్రం శూన్యమని అన్నారు. ఇప్పటికైనా ప్రతి రైతుకు రుణమాఫీ చేయడంతో పాటు ప్రతి ఒక్కరికి రైతు భరోసా అందించాలని డిమాండ్ చేశారు. ఆడబిడ్డల పెళ్ళిలకు ఇస్తానన్న తులం బంగారం దేవుడు ఏరుగుగాక, చెక్కులు కూడా సమయానికి ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. లక్ష 16లతో పాటు తులం బంగారం ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. నెలకు ప్రతి గృహిణికి ఇస్తానన్న రూ.2500 ఎక్కడ, చేసుకునే విద్యార్థినిలకు స్కూటి ఏది, అవ్వ, తాతలు, వితంతువులు, ఒంటరి మహిళలకు ఇస్తానన్న రూ.4000 వేల పింఛన్ ఎప్పుడు ఇస్తారాన్నారు. రైతులు, మహిళలతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనుగడ సాగించిన దాఖలాలు లేవని, కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్దంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మణిపాల్ రెడ్డి, పలువురు బిఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు సిద్ధాల లావణ్య బీరప్ప, సమ్ రెడ్డి వెంకట్ రెడ్డి, సూర్ణగంటి అర్జున్, భీమిడి జంగారెడ్డి, ఏనుగు రాంరెడ్డి, జేనిగా శ్రీనివాస యాదవ్, వంగటి లక్ష్మారెడ్డి, ఆర్కెల కామేష్ రెడ్డి, కోటగిరి జంగయ్య, ఏనుగు అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల భద్రత అత్యంతావశ్యకం



మార్చ్ 4 జాతీయ భద్రతా దినోత్సవం సందర్భంగా...

పారిశ్రామిక కేంద్రమైన ముంబైలో 1962లో జరిగిన రాష్ట్ర కార్మిక శాఖామంత్రుల సమావేశంలో ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన అంశాల మీద చర్చ జరిగింది. ప్రమాదాల పట్ల కార్మికులలో అవగాహన పెంచేందుకు ప్రభుత్వం నుండి ఒక సంస్థ అవసరమని ఆ సభలో పాల్గొన్నవారు సూచించారు. 1965 డిసెంబరు నెలలో ఢిల్లీలో జరిగిన పారిశ్రామిక భద్రత తొలి సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు, కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు, ఇతర సంస్థలు పాల్గొని జాతీయ, రాష్ట్రస్థాయిల్లో భద్రతామండలి ప్రారంభించాలని నిర్ణయించారు. 1966 మార్చి 4న కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ భద్రతామండలి ఏర్పడింది. మండలి ప్రారంభమయిన మార్చి 4న ప్రతి సంవత్సరం జాతీయ భద్రతా దినోత్సవం జరుపబడుతుంది. ఉద్యోగులు, కార్మికులు, ఇతర ప్రజలు భద్రత, ఆరోగ్య రక్షణను తమ జీవితంలో భాగంగా నిర్వర్తించుకునేలా చేయడం ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యం.

**మరణాలు పెరుగుతూనే ఉన్నాయి:**

దేశంలో వేగవంతమైన పారిశ్రామికీకరణ, పట్టణీకరణ ఫలితంగా ప్రమాదాలు, గాయాలు మరణాల సంఖ్య పెరిగింది. ప్రధానంగా తయారీ, నిర్మాణం, మైనింగ్, తయారీ వంటి పరిశ్రమలలో ప్రమాదాలు ఆందోళనను కలిగిస్తున్నాయి. అలాగే ప్రపంచంలోనే అత్యధిక రోడ్డు ప్రమాదాల రేటు కలిగిన దేశాలలో ఒకటిగా మన దేశం ఉంది. ఇంకా ప్రకృతి వైపరీత్యాలు, మానవ నిర్మిత విపత్తులు ప్రజల ప్రాణాలకు, ఆస్తికి విస్తృతమైన నష్టాన్ని కలిగిస్తూ పుండుపై కారం జల్లినట్లు తయారయ్యాయి. 2024 సంవత్సరం దేశవ్యాప్తంగా పనిచేసే ప్రదేశాల్లో భద్రతకు భయంకరమైనదిగా ఉందని ఇండస్ట్రీయల్ యూనియన్ విడుదల చేసిన గణాంకాలు చెబుతున్నాయి. గత ఏడాది డిసెంబర్ 10 నాటికి తయారీ, మైనింగ్, ఇంధన రంగాలలో కనీసం 240 ప్రమాదాలు సంభవించాయి. దీని ఫలితంగా 400 మందికి పైగా మరణాలు, 850 మందికి పైగా తీవ్ర గాయాలు అయ్యాయి. వాస్తవ సంఖ్యలు ఎక్కువగా ఉండవచ్చు. రసాయన ఔషధ రంగంలో అత్యంత తీవ్రమైన ప్రమాదాలు జరిగాయి. ఈ రంగంలో 110కి పైగా పని ప్రదేశాలలో ప్రమాదాలు సంభవించాయి. దీనివల్ల కనీసం 220 మంది కార్మికులు మరణించారు. 550 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. మీడియా నివేదికల ప్రకారం, రసాయనాలను కలపడం, నిల్వ చేయడంలో తగినంత జాగ్రత్తలు తీసుకోకపోవడం వంటి భద్రతా లోపాలు పేలుడుకు దారి తీశాయి. మైనింగ్ పరిశ్రమలో కనీసం 22 ప్రమాదాలలో 60 మంది కార్మికులు మరణించగా 50 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ఇంధన రంగ పని ప్రదేశాలలో జరిగిన ప్రమాదాల్లో 20 మందికి పైగా కార్మికులు మరణించారు.


**భద్రత అవసరం ఎందుకు ?**

దేశం ఆర్థికాభివృద్ధికి, ప్రజల ఉపాధికి పరిశ్రమలు అత్యంతవసరం. ఇదే సందర్భంలో అక్కడ పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులకు అన్ని విధాలుగా భద్రత కల్పిస్తేనే వారి సేవలు నాణ్యమైన ఉత్పత్తిని అందిస్తాయి. ఉత్పాదకతను మెరుగుపర్చేందుకు సురక్షితమైన పని వాతావరణాన్ని సృష్టించడం, అక్కడ సేవలందించే వారికి భద్రత కల్పించడం, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం యాజమాన్యాల బాధ్యత. కార్మికులకు ధైర్యాన్ని, సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి మంచి సురక్షితమైన పని వాతావరణాన్ని నిర్వహించడానికి ఉద్యోగుల భద్రత ముఖ్యం. ఇది పరిశ్రమవృద్ధికి, లాభదాయకతకు దోహదం చేస్తుంది. కార్యాలయంలో సురక్షితమైన పరికరాలు, సురక్షితమైన విధానాలను చేర్చడం లాంటి చర్యలు ఉద్యోగులకు సురక్షితమైన పని వాతావరణాన్ని కల్పించినట్లవుతుంది. వివిధ రంగాలలో పనిచేసే వ్యక్తులు, కార్మికులు నిర్దిష్ట భద్రతా అవసరాలను కలిగి ఉంటారు. పనిప్రదేశ భద్రతను ప్రభావితం చేసే కారకాలలో అసురక్షిత పని పరిస్థితులు, పర్యావరణ ప్రమాదాలు, మాదకద్రవ్య దుర్వినియోగం, కార్యాలయంలో హింస వంటివి ఉంటాయి. ఎలక్ట్రిక్ ఉత్పత్తులు తయారయ్యే పరిశ్రమలలో ఉద్యోగులుకు నాసిరకం వైర్లు లేదా ఎలక్ట్రానిక్స్‌తో ప్రమాదాలు పొంచి ఉంటాయి. నిర్మాణ సంస్థలో భారీ పరికరాలను ఆపరేట్ చేయడం వల్ల ఉద్యోగులు ప్రమాదాలకు గురవుతారు. వీటిని ఎదుర్కోవడానికి యాజమాన్యాలు తమ కార్యాలయాల్లో భద్రతను నిర్ధారించే వ్యూహాలను రూపొందించాలి. అన్ని కంపెనీలు పెద్ద లేదా చిన్న అనే తేడా లేకుండా తమ పరిశ్రమ లేదా కార్యాలయాలలో భద్రతను పొందుపరచాలి. సురక్షితంగా ఉండాలని పనిచేసే వారందరూ కోరుకుంటారు. భౌతిక భద్రత, సామాజిక భద్రత, ఆర్థిక భద్రత లేదా మరేదైనా భద్రతా అయినా అవ్వొచ్చు. భద్రతకు ప్రాధాన్యత ఉన్నప్పుడు ఉద్యోగి పనితీరు పెరిగి కంపెనీ వృద్ధికి దోహదపడతాయి. ఉద్యోగుల భద్రత కార్మికుల భద్రతను నిర్ధారించడానికి, పనిచేసే ప్రదేశాలలో సురక్షితమైన పరికరాలు, సురక్షితమైన విధానాలను చేర్చడం అనేది ఉద్యోగులకు సురక్షితమైన పని వాతావరణాన్ని అందించడాన్ని సూచిస్తుంది. ధైర్యాన్ని, సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి మంచి సురక్షితమైన పని వాతావరణాన్ని నిర్వహించడానికి ఉద్యోగుల భద్రత ముఖ్యం. ఉద్యోగులకు సరైన భద్రతా విధానాలు కల్పించకపోతే చట్టపరంగా అది నేరమే !

**పరిష్కారాలు:**

పరిశ్రమలలో ప్రమాదాలను నివారించడానికి, కార్మికుల సురక్షితతను నిర్ధారించడానికి కొన్ని భద్రతా చర్యలు అవసరం. వ్యక్తిగత రక్షణ సామగ్రి (పిపిఇ) ధరించాలి. హెల్మెట్లు, సేఫ్టీ గ్లవ్స్, కళ్ళద్దాలు, సురక్షిత పాదరక్షలు వంటి సామగ్రిని ఉపయోగించాలి. రసాయనాలు లేదా ధూళితో పనిచేసేటప్పుడు మాస్కులు ధరించాలి. యంత్రాలను సురక్షితంగా ఎలా నిర్వహించాలో కార్మికులకు నియమిత శిక్షణ ఇవ్వాలి. అత్యవసర పరిస్థితుల సమయంలో ప్రతిస్పందన గురించి డ్రిల్లులు నిర్వహించాలి. యంత్రాలపై సురక్షిత కవర్లు, గార్డ్లు ఉంచాలి. మెయింటెనెన్స్ సమయంలో "లాకౌట్ ట్యాగౌట్" విధానాలు పాటించాలి. ఈ పద్ధతి పాటించడం వలన గాయాలు, మరణాల నుండి ఉద్యోగులను రక్షించవచ్చు. పరికరాలకు నష్టం జరగకుండా చేయవచ్చు. ఖరీదైన మరమ్మతులు, భర్తీల అవసరాన్ని తగ్గించడానికి కూడా ఇవి సహాయపడతాయి. అగ్ని నిర్వాహక యంత్రాలు, స్మోక్ డిటెక్టర్లు, అత్యవసర నిష్క్రమణ మార్గాలు సిద్ధంగా ఉండాలి. ప్రమాదకర రసాయనాలను సరైన లేబుల్స్, కంటైనర్లలో నిల్వ చేయాలి. వెంటిలేషన్ సౌకర్యాలు, ప్రత్యేక భద్రతా ప్రోటోకాల్లు పాటించాలి. విద్యుత్ వైర్లు, సాధనాలను తనిఖీ చేసి, ఓవర్లోడింగ్ నివారించాలి.

నీరు లేదా తడి ప్రాంతాల్లో విద్యుత్ పరికరాల ఉపయోగం తప్పించాలి. అత్యవసర ప్రతిస్పందన ప్రణాళికలు ముందుగానే సిద్ధం చేసుకోవాలి. నియమిత కాలంలో యంత్రాలు, విద్యుత్ సిస్టమ్లు, భద్రతా సామగ్రిని తనిఖీ చేయాలి. లోపాలను ఉంటే వెంటనే సరిదిద్దాలి. కార్మికులుచే అధిక గంటలు పనిచేయించగూడదు. భద్రతా కమిటీలు ఏర్పాటు చేసి, సమస్యలను నివారించాలి. పరిశ్రమల్లో భద్రతా నియమాలు కఠినంగా పాటించడం వలన ప్రమాదాలు, ప్రాణనష్టం, ఆర్థిక నష్టాలను తగ్గించవచ్చు. ప్రతి కార్మికుడు భద్రతను ప్రాధాన్యతనిచ్చి జాగ్రత్తలు తీసుకోవాలి. ఫ్యాక్టరీస్ చట్టాలను, ఇతర ప్రభుత్వ నిబంధనలను పరిశ్రమలు అనుసరించాలి. ఉల్లంఘించిన వాటిని మూసివేయించడమే కాకుండా యాజమాన్యాలపై తగు చర్యలు తీసుకోవాలి. ప్రాణ నష్టం జరిగితే సంబంధిత యాజమాన్యలే తగు నష్ట పరిహారం ఇవ్వాలి.



జనక మోహన రావు దుంగ
ఫోన్: 8247045230

# టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ హవా

మొదటిపేజీ తరవాయి

విజయం సాధించారు. మొదటి ప్రాధాన్యత ఓట్లలోనే విజయం సాధించారు కొమురయ్య. బీజేపీ అభ్యర్థి కొమురయ్యకు 12,959, వంగ మహేందర్ రెడ్డికి 7182, అశోక్ కుమార్ కు 2621, కూర రఘోత్తం రెడ్డికి 428 ఓట్లు పోలయ్యాయి. మల్క కొమురయ్య విజయంతో కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు. పలువురు ఆయనకు అభినందనలు తెలుపుతున్నారు.

**నల్లగొండలో శ్రీపాల్ రెడ్డి గెలుపు..**

నల్గొండ వరంగల్ ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీగా పీఆర్టీయూ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి విజయం సాధించారు. నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 24,139 ఓట్లు పోలయ్యాయి. అయితే తొలి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఎవరికీ మ్యాజిక్ ఫిగర్ రాకపోవడంతో.. ఎలిమినేషన్ విధానం చేపట్టారు. దీంతో రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో సిట్టింగ్ ఎమ్మెల్సీ నర్సిరెడ్డిపై శ్రీపాల్ రెడ్డి విజయం సాధించారు.

**గ్రాడ్యుయేట్ ఫలితాలపై ఉత్కంఠ..**

మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక కౌంటింగ్ కొనసాగుతోంది. కాంగ్రెస్ తరఫున నరేందర్ రెడ్డి, బీఎస్పీ తరఫున ప్రసన్న హరికృష్ణ, బీజేపీ నుంచి అంజిరెడ్డి పోటీలో ఉన్నారు. ఈ ఎన్నికలో మొత్తం 2లక్షల 50 వేలకు పైగా ఓట్లు పోలైతే 40 వేలకు పైగా ఓట్లు చెల్లనివి ఉండటంతో ఉత్కంఠగా మారింది. సోమవారం రాత్రి వరకూ చెల్లని ఓట్ల విభజన జరుగుతూనే ఉంది. ఇవాళ మధ్యాహ్నానికి చెల్లని ఓట్ల విభజన పూర్తయ్యే అవకాశం ఉంది. అనంతరం ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. చెల్లని ఓట్లతో ఫలితాలు తారుమారయ్యే అవకాశముంటుందని అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చెల్లని ఓట్లు ఎవరికి నష్టం కలిగిస్తాయో, ఎవరికి లాభం చేస్తాయో చెప్పలేని స్థితిలో అందరిలో టెన్షన్ మొదలైంది.

వరధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com

Movie Time మూవీ టైమ్

సాయి పల్లవిని అభిమానించనది ఎవరు? ఆమె నటనకు, డాన్సుకు ప్రేక్షకులు ఫిదా అవుతారు. నటిగా, డాన్సర్ గా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును దక్కించుకుంది. గ్లామర్ పాత్రలకు దూరంగా ఉంటూ డీసెంట్ పాత్రలతోనే ప్రేక్షకుల్ని అలరించడం అమ్మడి ప్రత్యేకత. తనలో ఆ రేర్ క్వాలిటీ కి కూడా ప్రత్యేకమైన అభిమానులున్నారు. ఇక ఇండస్ట్రీ నుంచి సాయి పల్లవికి అంతే ఫాలోయింగ్ ఉంది.మెగాస్టార్ చిరంజీవి నుంచి తర్వాత హీరోల వరకూ అందరూ కూడా సాయి పల్లవి అంటే ప్రత్యేకమైన అభిమానం చూపిస్తారు. అయితే ఓ సందర్భంలో చిరంజీవితో నటించే అవకాశం కూడా వచ్చింది సాయి పల్లవికి. కానీ సాయి పల్లవి ఆ అవకాశాన్ని సున్నితంగా తిరస్కరించింది. అది చిరంజీవి చెల్లెలు పాత్ర కావడంతో వదులుకుంది. మెగాస్టార్ తో తాను కేవలం డాన్సర్ గా పోటీ పడే రోల్ చేస్తానని అప్పట్లో ఆఛాన్స్ వదులుకుంది. మెగాస్టార్ అంటే సాయిపల్లవి ఎంతో అభిమానిస్తుంది. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో చిరంజీవి గురించి ఆసక్తిర వ్యాఖ్యలు చేసింది. 'నేను చిన్నప్పుడు చిరంజీవి నటించిన 'ముఠామేస్త్రీ' సినిమా ఎక్కువగా చూసేదాన్ని. అందులో చిరంజీవి గారికి డాన్సుకు ఫిదా అయ్యాను. ఆయన ప్రతీ సినిమాలో గొప్ప డాన్స్ చేస్తారు. 'ముఠా మేస్త్రీ' మాత్రం ప్రత్యేకం. ఆ డాన్స్ చూసే డాన్సర్ అవ్వాలనిపించింది. అప్పటి నుంచి డాన్సు షోలలో పాల్గొనడం మొదలు పెట్టాను. ఒక ఈవెంట్ లో చిరంజీవి గారితో డాన్సు చేయడం అన్నది జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేని సంఘటన. ఆయన పక్కన డాన్స్ చేస్తుంటే ఏదో తెలియని ఎనర్జీ జనించేది' అని తెలిపింది. మొత్తానికి సాయి పల్లవి కూడా డాన్సుల్లో స్ఫూర్తి చిరంజీవి అని ఇన్నాళ్లకు బయట పడింది.

# చిరంజీవి డాన్సుకు ఫిదా





## రజనీకాంత్ యాక్షన్ సన్నివేశాలు!

సూపర్ స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో `జైలర్ 2` చిత్రీకరణ ప్రారంభమైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రజనీకాంత్ లేని సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. దీనిలో భాగంగా రామోజీ ఫిల్మ్ సిటీ లో షూటింగ్ జరుగుతుంది. ఓ ప్రత్యేక సెట్ లో కొన్నికీలక యాక్షన్ సన్నివేశాలు చిత్రీ కరిస్తున్నారుట. వీటిని రజనీకాంత్ డూప్ పై షూట్ చేస్తున్నట్లు తెలిసింది. భారీ యాక్షన్ సన్నివేశాలు కావడంతో డూప్ తో టీమ్ రంగంలోకి దిగింది. భారీ యాక్షన్ సన్నివేశాలకు రజనీ కాంత్ వయసు సహకరించదు. ఇప్పటికే ఆయనకు 70 ఏళ్లు పైబడ్డాయి. ప్రస్తుతం ఆయన వయసు 74 ఏళ్లు. ఆన్ సెట్స్ లో పలుమార్లు అస్వస్తతకు గురైన సందర్భాలు ఉన్నాయి. ఓవర్ టైమ్ కూడా పని చేయలేకపోతున్నారు. దీంతో `జైలర్ 2` లో చాలా యాక్షన్ సన్నివేశాల్ని డూప్ తోనే పూర్తి చేసే అవకాశం ఉంది. పైగా రజనీకాంత్ ఇప్పుడు జైలర్ టీమ్ కి అందుబాటులో కూడా లేరు. ప్రస్తుతం ఆయన లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న `కూలీ`లో నటిస్తున్నారు. ఈ సినిమా కూడా సెట్స్ లో ఉంది. ఆ సనిమా షూటింగ్ లో పాల్గొంటున్నారు. కొంత కాలంగా ఆషూట్ లో బిజీగా ఉన్నారు. వీలైనంత త్వరగా పూర్తిచేసి జైలర్ 2 లో జాయిన్ అవ్వాలని ఆయనా ఎదురు చూస్తున్నారు. ఇది భారీ యాక్షన్ థ్రిల్లర్. ఈ సినిమా కోసం కూడా లోకేష్ యాక్షన్ సన్నివేశాల్ని డూప్ పైనే చిత్రీకరించి నట్లు వార్తలొచ్చాయి. వచ్చే నెల నుంచి రజనీకాంత్ `జైలర్ 2` షూట్లో జాయిన్ అవుతారని సమాచారం. ఈసినిమాలో తమన్నా, యోగిబాబు, వినాయకన్, రమ్యకృష్ణ కీలక పాత్రల్లో యధావిధిగా కొనసాగుతున్నారు. `జైలర్` లో ఈ పాత్రలు హైలైట్ అయిన సంగతి తెలిసిందే. రజనీ పాత్ర ఎంత బలమైనదో? సినిమాకు ఈపాత్రలకు కూడా అంతే పిల్లర్ గా పనిచేసాయి.

## అజిత్ కూతురు అప్పుడే హీరోయిన్



ఒకప్పుడు చైల్డ్ ఆర్టిస్టులుగా నటించిన చిన్నారులంతా ఇప్పుడు హీరోహీరోయిన్లుగా వెండితెరపై రాణిస్తున్నారు. ఇప్పటికే తెలుగులో తేజ సజ్జ, సంతోష్ శోభన్, సంగీత్ శోభన్, శ్రీదివ్య, కావ్య కళ్యాణ్ రామ్, అనిక సురేంద్రన్, ఎస్తేర్ పలు సినిమాల్లో ప్రధాన పాత్రలు పోషిస్తూ కెరీర్ లో ముందుకెళ్తున్నారు. ఈ లిస్ట్ లో యువీనా పార్థవి కూడా ఇప్పుడు హీరోయిన్ గా సిల్వర్ స్క్రీన్ పై సందడి చేస్తోంది. తమిళంలో ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి అలరించిన యువీనా పలువురు స్టార్ హీరోలతో కలిసి నటించింది. అమాయకపు మాటలు, అల్లరితో ఆడియన్స్ కు దగ్గరైన యువీనా మధ్యలో స్టడీస్ కోసమని సినిమాలకు దూరమైంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో బాగా యాక్టివ్ గా ఉంటున్న యువీనా రెగ్యులర్ గా తన ఫోటోలు, అప్డేట్స్ ను అందిస్తూ ఫాలోవర్లను ఆకట్టుకుంటుంది. ఒకప్పుడు ఎంతో ముద్దుగా కనిపించిన యువీనా ఇప్పుడు ఎంతో గ్లామరస్ గా కనిపిస్తోంది. 2013లో ఇవాన్ ఏ కమల్ సినిమాతో తమిళ సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది యువీనా. ఆ తర్వాత మంజాబైమా ప్యాలెస్, కత్తి సినిమాల్లో నటించింది. సూర్య, అజిత్ సినిమాల్లోనూ నటించి బాలనటిగా మంచి పేరు తెచ్చుకున్న యువీనా తెలుగు, తమిళం, కన్నడ భాషల్లో ఎన్నో సినిమాల్లో నటించింది. వీరమ్ సినిమాలో అజిత్ తో కలిసి నటించిన ఈ చిన్నది అప్పడే హీరోయిన్ గా మారిందేంటని అందరూ తన ఫోటోలు చూసి షాకవుతున్నారు.